వ్యక్తిని కాదు, ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి. పార్టీని కాదు, అభివృద్ధిని అందలమెక్కించండి. పార్టీ మ్యానిఫెస్టోతోపాటు అభ్యర్థి గత చరిత్రనూ గమనించండి. అధినేత గుణగణాలు తెలుసుకోండి. ఆ తర్వాతే తుది నిర్ణయం. ఆ బేరీజులో ఉపకరించే చెక్‌లిస్ట్ మీ ముందు ఉంచుతున్నాం. ఇదొక ప్రజాస్వామ్య పెద్దబాల శిక్ష. ఎలాంటి నాయకుడిని ఎన్నుకోవాలో సూచిస్తుంది. ఇదొక ఎన్నికల దిక్సూచి. ఏ పార్టీ దిశగా వెళ్లాలో వివరిస్తుంది. ఇదొక ఓటింగ్ ఎక్కాల పుస్తకం. రెండు ఒకట్లు రెండు కావచ్చు. కానీ ఒక్క ఓటును.. వంద అంశాలు ప్రభావితం చేసే తీరును విశ్లేషిస్తుంది.

### నాయకుడు ✓

The leader is the one who knows the way, goes the way, and shows the way.
– John C. Maxwell

ఎవరా నాయకుడు? జనంలోంచి పుట్టుకొచ్చాడా? అధిష్ఠానాలు రిమోట్ నొక్కితే వచ్చాడా? అతని మాటలు గుండెల్లోంచి పెల్లుబికి వస్తున్నాయా? ఎవరో రాసిన స్క్రిప్ట్ వల్లెవేస్తున్నాడా? ఆ నాయకుడి వెనకున్న నావికుడు ఎవరు? .. అన్నీ ఆరాతీయాలి.

ఎన్నికల రణరంగంలో నాయకుడి పాత్రే కీలకం. అతను పార్టీని నడిపిస్తాడు. కాదుకాదు పరుగెత్తిస్తాడు. అభ్యర్థులకు దిశానిర్దేశం చేస్తాడు. ప్రత్యర్థులను పదునైన వ్యూహాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తాడు. ఓటరు నాడి పట్టుకుంటాడు. వినూత్న శైలిలో తనవైపు తిప్పుకొంటాడు. సుడిగాలిలా పర్యటిస్తాడు. వాగ్ధాటితో మెప్పిస్తాడు. వాగ్దానాల వర్షం కురిపిస్తాడు. చేసింది చెబుతాడు. చేయబోయేది వివరిస్తాడు. పార్టీని గెలుపు తీరాలకు తీసుకెళ్తాడు. మొత్తంగా అతనో సమ్మోహక శక్తి. అతడి బలాబలాల బేరీజుతో.. సగానికి సగం స్పష్టత వచ్చేస్తుంది. ఆ మదింపులో ప్రశ్నను మించిన మార్గం లేదు. స్పష్టత వచ్చేవరకూ ప్రశ్నిస్తూ వెళ్లడమే.

**నేపథ్యం?**

నాయకుడికి నేపథ్యమే పునాది. అడ్డదార్లు తొక్కుతూ వచ్చాడా.. తనకంటూ ఓ రహదారి నిర్మించుకుని వచ్చాడా? అన్నది చూడాలి.

**త్యాగాల చరిత్ర?**

అతని రాజకీయ చరిత్ర ఎలాంటిది? సకల జనుల ఆకాంక్షల ముందు.. పదవులు, హోదాలు తృణప్రాయమని భావించి.. రాజీనామాకు సిద్ధపడిన రాజీలేని నాయకుడా? జనాభిప్రాయంతో సంబంధం లేకుండా పదవుల వృక్షాన్ని పట్టుకు వేలాడే గబ్బిలాల వారసుడా? కనిపెట్టండి. గురిపెట్టండి.

**పోరాటాల గతం?**

జనం కోసం ఉద్యమాలు చేశాడా? ప్రజల గుండెచప్పుడుకు అనుగుణంగా పోరుబాటలో నడిచాడా? బలమైన ఉద్యమాన్ని నిర్మించాడా? ఆమరణ దీక్షతో.. దక్షత చాటుకున్నాడా? తెలంగాణ వ్యతిరేక శక్తుల మెడలు వంచాడా? ఢిల్లీ నేతల్ని కదిలించాడా? జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టాడా? అనుకున్నది సాధించాడా? లేదంటే.. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలోనూ.. తెలంగాణ వ్యతిరేకులకు ఊడిగం చేస్తూ బతికేశాడా? గుర్తించండి. గమనించండి. చరిత్ర వెలికితీయండి.

**వ్యక్తిత్వ సంపద ఉందా?**

నాయకుడి వ్యక్తిత్వం మచ్చలేనిదై ఉండాలి. నిజాయతీకి అతను నిలువుటద్దం కావాలి. ప్రతి నిర్ణయం వెనుకా ప్రజా సంక్షేమమే ఉండాలి. ప్రతి అడుగూ జన సమూహం వైపే పడాలి. మరి, ఆ పార్టీ అధ్యక్షుడు ఎలాంటివాడు?

తెలంగాణ ప్రయోజనాలే తన పరమావధి అయినవాడు.. తెలంగాణ ప్రజలే తన హైకమాండ్ అని చెప్పగలిగే ధైర్యం ఉన్నవాడు.. తెలంగాణ వ్యతిరేక శక్తుల కుట్రలూ కుతంత్రాలను నిలువరించే తెగువ కలిగినవాడు.. ఏ పార్టీకి అధ్యక్షుడైతే, ఆ పార్టీని నిస్సందేహంగా విశ్వసించవచ్చు.

జెండా ఒకటి. అజెండా మరొకటి. పుట్టిన పార్టీ ఒకటి. ఆశ్రయించిన పార్టీ మరొకటి. నినాదం ఒకటి. విధానం మరొకటి. రోబో లీడర్ ఇక్కడ ఉంటాడు. రిమోట్ కంట్రోల్ పొరుగు రాష్ట్రంలో ఉంటుంది. అలాంటి ఓట్లు-నోట్లు-రేట్ల బేహారులు మనకెందుకు? బీఫారమ్‌కు కూడా రేటు పెట్టి పార్టీని కోళ్ల ఫారమ్‌లా మార్చేసే పొలిటికల్ బిజినెస్‌మెన్‌లతో మనకేం పని? స్కామ్‌లతో సహా దొరికిపోయిన.. కట్లపాములకు ఓట్ల పాలుపోసి పెంచుతామా? ఆలోచించండి. డ్రైనేజీ గుంతలు, రహదారుల గతుకులు, ట్రాఫిక్ సమస్యలతో ముడిపెట్టి చూడాల్సిన సమయం కాదిది. ఆ మాటకొస్తే.. అభ్యర్థికి అతీతంగా .. అధ్యక్షుడి విశ్వసనీయతే కొలమానం ఇక్కడ.

### పార్టీ ✓

అధ్యక్షుడు సారథి అయితే, పార్టీ రథం. మ్యానిఫెస్టోలోని అంశాలు సప్తాశ్వాలు. పార్టీ సిద్ధాంతాలు రథచక్రాలు. పార్టీ మూలాలే విజయ

### అభ్యర్థి ✓

నాయకుడంటే.. బంధుత్వం లేని చుట్టం. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టని స్నేహితుడు. మీ ఇంటి ముందు మురుగు పారితే పరుగుపరుగున వస్తాడు. మీ కాలనీలో రౌడీమూకలు చెలరేగితే కళ్లెర్రజేస్తూ కారు దిగుతాడు. మీ జాగాను కబ్జాదారులు చెరబడితే.. ఆ దగాకోరుల ఆటకట్టిస్తాడు. అందుబాటులో ఉంటాడు. అందరివాడు అనిపించుకుంటాడు.

అధినేతకు విధేయుడిగా, పార్టీకి ప్రతినిధిగా నియోజకవర్గాన్ని పాలిస్తాడు, ప్రేమిస్తాడు. ముఖ్యమంత్రిని మెప్పించి, ఒప్పించి నిధులు మంజూరు చేయించుకుంటాడు. అధికారుల్ని సమన్వయపరిచి ప్రతిపైసా సద్వినియోగం అయ్యేలా జాగ్రత్తపడతాడు. నాణ్యత విషయంలో రాజీపడడు. దవాఖానలు, ప్రభుత్వ పాఠశాలలు, సర్కారీ కార్యాలయాలు తరచూ ఆకస్మిక తనిఖీ చేస్తాడు. లోపాలు సరిదిద్దుతాడు. నియోజకవర్గాన్ని కడిగిన ముత్యంలా తీర్చిదిద్దుతాడు. అచ్చంగా అలాంటి అభ్యర్థినే గెలిపించండి. ఒక్కసారి అతని గత చరిత్రా చూడండి. పార్టీ అధినేత అత్యుత్తమ పాలకుడు అయినప్పుడు.. అభ్యర్థిలోని చిన్నచిన్న లోపాలను విస్మరించినా తప్పులేదు.



